క్లుప్తంగా

ముగిసిన తలనీలాల వేలంపాటలు



వేలంపాటలు నిర్వహిస్తున్న అధికారులు

మద్దికెర: మండల పరిధిలోని పెరవలి గ్రామంలో శ్రీరంగనాథస్వామి ఆలయంలో శనివారం తలనీలాల వేలంపాటలు ముగిశాయి. ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ దస్తగిరిగౌడ్, ఆదోని డివిజన్ తనిఖీ అధికారి వెంకటేశులు ఆధ్వర్యంలో నిర్వహించని వేలంపాటలో తలనీలాలు ప్రోగు చేసుకునేందుకు అనంతపురానికి చెందిన మారెన్న రూ.8,40,600 దక్కించుకున్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ



పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ పి.శేషారెడ్డి

ఎమ్మిగనూరు రూరల్: పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ పి.శేషారెడ్డి పరిశీలించారు. విద్యుత్ సౌకర్యం, గదులు, ఇతర వసతులను పరిశీలించి మార్పులు చేర్పులు ఉంటే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ వెంట ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ గురురాజరావు ఉన్నారు.

శ్రీరంగాపురంలో దోమల నివారణ చర్యలు



దోమల నివారణ చర్యలను పరిశీలిస్తున్న నూకరాజు

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో జిల్లా మలేరియా నివారణ అధికారి నూకరాజు ఆధ్వర్యంలో శనివారం దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఇటీవల గ్రామ ప్రజలు జ్వరాల బారిన పడుతుండడంపై గోవర్ధనగిరి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పారిశుధ్య పనులు చేపట్టారు. నీరు నిలువ ఉంచుకోవద్దంటూ ప్రజలకు సూచించారు. డాక్టర్ నవీన్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ పాల్గొన్నారు.

ఉచిత కంటివైద్య శిబిరం



కంటిపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పత్తికొండటౌన్: స్థానిక సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని ధ్యానమందిరంలో నంద్యాల శాంతిరామ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కేడీసీసీ మాజీ వైస్‌చైర్మన్ ఎస్.రామచంద్రారెడ్డి కంటివైద్య శిబిరం నిర్వహణ కోసం ఏర్పాట్లు చేశారు. ఉచిత కంటివైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. కంటివైద్య నిపుణులు సురేశ్‌బాబు, వైద్యసిబ్బంది పరీక్షలు నిర్వహించి, శుక్లాలు ఉన్నవారికి శస్త్రచికిత్స కోసం రెఫర్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, పందికోన మల్లికార్జున పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సెబ్ పోలీసులు

ఆలూరు రూరల్: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు విస్తృత తనిఖీలు చేసి 8 బాక్సుల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేశారు. సెబ్ సీఐ సోమశేఖర్ తెలిపిన వివరాల మేరకు శనివారం చిప్పగిరి మండలంలోని నగరడోణ గ్రామంలో సెబ్ పోలీసులు తనిఖీలు చేశారు. గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులు వద్ద అక్రమంగా నిల్వ ఉన్న 8 బాక్సుల (90 ఎంఎల్,768 టెట్రా ప్యాకెట్లు) కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ వెల్లడించారు. తనిఖీల్లో పోలీసులు సిబ్బంది మహేష్ రెడ్డి, విజయుడు, చంద్రన్న,విజయ్,చెన్నయ్య, రామలింగమ్మ పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు వసూలు చేయండి

ఆలూరు రూరల్: విద్యుత్ వినియోగదారుల నుంచి ఈ నెల చివరిలోపు బిల్లులు వసూలు చేయాలని ఆలూరు విద్యుత్ ఏఈ లోకేష్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాయాల విద్యుత్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మొండిబకాయిలు ఉన్న విద్యుత్ కనెక్షన్లను తొలగించాలన్నారు.

టీడీపీలో ఎత్తులు..కుయుక్తులు..!

- మాచాని సోమనాథ్ తరపున 'కోట్ల' వర్గం
- టికెట్ సోమనాథ్‌కే నంటూ ప్రచారం
- జయనాగేశ్వరరెడ్డి శిబిరంలో గందరగోళం



ఎమ్మిగనూరు: తెలుగుదేశం పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మిగనూరు టీడీపీలో ఒకప్పుడు దివంగత నేత బీవీ మోహన్ రెడ్డి అన్నీ తానై మెదిలారు. ఇప్పుడు ఆయన కుమారుడు మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ఈసారి టిక్కెట్ విషయంలో గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారు. టీడీపీ అధిష్టానం మాచాని సోమనాథ్ పేరును పరిశీలిస్తూ సర్వేలు చేయిస్తుండగా... ఆయనకు మాజీ కేంద్రమంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి సైతం సంపూర్ణ మద్దతు ప్రకటించి, ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాల్లో ప్రచారం కూడా మొదలు పెట్టడంతో జయనాగేశ్వరరెడ్డి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.

కోట్ల వర్సెస్ బీవీ : ఎమ్మిగనూరు టీడీపీలో గత కొంత కాలంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఎమ్మిగనూరు పర్యటన సందర్భంలో వర్గ విభేదాలు తీవ్రస్థాయికి చేరాయి. కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని ఎమ్మిగనూరు రాజకీయాల్లో రాకుండా చేయాలని జయనాగేశ్వరరెడ్డి విశ్వప్రయత్నాలు చేసినట్లు కోట్ల వర్గీలు పేర్కొంటున్నారు. చంద్రబాబు పర్యటనలో జయనాగేశ్వరరెడ్డి ఫ్లెక్సీల్లో కోట్ల బొమ్మను వేయకుండా అవమాన పరిచారని, అందుకు పోటీగా తమ ఫ్లెక్సీలో జయనాగేశ్వర రెడ్డి బొమ్మ లేకుండా వేశామని ఆయన వర్గీయులు బాహాటంగానే పేర్కొన్నారు. అలాగే నారా లోకేష్ పాదయాత్రలో కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి గానీ, ఆయన వర్గీయులుగానీ పాల్గొనకూడదని జయనాగేశ్వరరెడ్డి టీడీపీ పెద్దలతో చెప్పించి పాదయాత్రకు దూరం పెట్టాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మిగనూరులో కోట్ల జోక్యం పెరగటం వల్లే తమ నాయకుడు ఆ కుటుంబానికి జిల్లాలో సీట్లే లేకుండా చేస్తున్నాడని జయనాగేశ్వరరెడ్డి వర్గీయులు సంబర పడిపోతున్నారు. అటు కోట్ల వర్గం, ఇటు బీవీ గ్రూ పులతో ఎమ్మిగనూరు టీడీపీ క్యాడర్ అయోమయంలో పడింది.

ఆందోళనలో బీవీ వర్గం

ఎమ్మిగనూరు టీడీపీ రేసులో మాచాని సోమనాథ్ రావటం, ఆయన తరపున కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తన వర్గీయులను రంగంలోకి దింపటంతో బీవీ వర్గీయుల్లో ఆందోళనలు మొదలయ్యాయి. నాలుగు దశాబ్దాలుగా బీవీ మోహన్ రెడ్డి కుటుంబంతోనే నడిచిన తమ భవిష్యత్తు ఏమిటని, ఎమ్మిగనూరు రాజకీయాల్లో కోట్ల పెత్తనమేమిటని అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలు మారి వచ్చిన కోట్ల కుటుంబ సభ్యులు భవిష్యత్తులో తమపై పెత్తనం చెలాయిస్తారేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ నాయకుడు జయనాగేశ్వరరెడ్డికి టికెట్ రాకుండా జిల్లా స్థాయిలోనే టీడీపీ నేతలు కుట్రపన్నుతున్నారని ఆరోపిస్తున్నారు. కాగా జయనాగేశ్వరరెడ్డి కూడా పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ క్యాడర్‌ను అడుగడుగునా అవమానాలకు గురిచేస్తూ రావటం, ఆర్థిక లావాదేవీల్లో విశ్వాసం కోల్పోవటం వల్లే ఆయనకు ఇప్పుడు ఈ గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయని పార్టీ నేతల్లో చర్చ జరుగుతోంది.

19న గుండ్లకొండలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

దేవనకొండ: మండలంలోని గుండ్లకొండ గ్రామంలో సీతారాముల విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 19న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు శనివారం తెలిపారు. మొదటి ఆరు స్థానాల విజేతలకు దాతల సహకారంతో వరుసగా రూ.40వేలు, రూ.30వేలు, రూ.20 వేలు, రూ.10వేలు, రూ.5 వేలు, రూ.3 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు రూ.500 ఎంట్రీఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 93810 68826, 6302871896లను సంప్రదించాలన్నారు.

23న చిట్యాలలో ..

కృష్ణగిరి: లాలు స్వామి ఉరుసు సందర్భంగా మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో ఈ నెల 23న అంతర్రాష్ట్ర బాలుర కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తాత ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. మొదటి ఐదు స్థానాల విజేతలకు దాతల సహకారంతో వరుసగా రూ.40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు, రూ.5వేల నగదు బహుమతులు, బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫెండర్‌కు 3 తులాల వెండి పతకం అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు రూ.500 ఎంట్రీఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 7702354267, 85559 04658, 8074449192 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం





విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన, అతిథులను సన్మానించి, జ్ఞాపికలను అందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

వెల్దుర్తి(కృష్ణగిరి): స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులతో పాటు వారి తల్లితండ్రులు ఈ వేడుకకు భారీగా హాజరయ్యారు. కర్నూలు డిప్యూటీ ఈఓ హనుమంతరావ్, ఏడీ పాల్, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ, ఎంఈఓ-2 రమేష్, పీఎమ్‌సీ చైర్మన్ యశోదమ్మ, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు వావిలాల కృష్ణమూర్తి, గ్రంథాలయాభివృద్ధి కమిటీ చైర్మన్ సాయిప్రసాద్, సూదేపల్లె హైస్కూల్ హెచ్‌ఎం వరలక్ష్మి, వైఎస్సార్సీపీ మండల కార్యదర్శి వెంకట్‌నాయుడు తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే వారికి ప్రోత్సాహకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు రూ.50వేల చేసే సామగ్రిని డాక్టర్ మంజుల అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎంఈఓ ఇందిర, హెచ్‌ఎం చంద్రావతి, బీసీ బాలికల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ, పీడీ నిర్మల, రిటైర్డ్ హెచ్‌ఎం అగస్టీన్, ఏఎస్ఐ బాలకృష్ణ, ఆర్ఐ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం కావాలి

ఆలూరు/చిప్పగిరి: అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించనున్న సిద్ధం సభను విజయవంతం చేద్దామని వైఎస్సార్‌సీపీ ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి కోరారు. శనివారం ఆయన చిప్పగిరిలోని తన నివాసంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన పలువురికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ విజయం కోసం పని చేయాలని సూచించారు.

కృష్ణగిరి/ఆస్పరి/గోనెగండ్ల/మద్దికెర: సిద్ధం సభకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కృష్ణగిరి ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఆస్పరి మండల కన్వీనర్ పెద్దయ్య, గోనెగండ్ల మండల కన్వీనర్ దొరబాబు, హాలహర్వి మండల అధ్యక్షులు రామిరెడ్డి, మద్దికెర జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి కోరారు. శనివారం వారు వేర్వేరు సమావేశాల్లో మాట్లాడారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న విరుపాక్షి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఎమ్మిగనూరుటౌన్: నియోకవర్గంలోని 12 మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.8.92 లక్షల చెక్కులను వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బుట్టా రేణుక లబ్ధిదారులకు అందజేశారు. శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జాబితాలో లేని వ్యాధులకు చికిత్స చేయించుకున్న వారికి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బుట్టా నీలకంఠ, జిల్లా కార్యదర్శి లక్ష్మీకాంతారెడ్డి, శివప్పగౌడ్, విరూపాక్షిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు వాహిద్, నీలకంఠ, సోమేష్, విశ్వనాథ్‌రమేష్,పేట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న బుట్టా రేణుక

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

పత్తికొండటౌన్: మండలంలోని మర్రిమాన్‌తండాకు చెందిన సుగాలి వెంకటనాయక్ వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్టీ సెల్ రాష్ట్ర కమిటీని ప్రకటించారు. ఇందులో వెంకటనాయక్‌కు ప్రధాన కార్యదర్శి పదవి దక్కడంతో ఆయన శనివారం పత్తికొండలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్యేకు స్వీట్లు పంచుతున్న వెంకటనాయక్

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త బుట్టా రేణుక

నందవరం: మహిళా సాధికారతే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బుట్టా రేణుక అన్నారు. శనివారం స్థానిక సచివాలయం-1 ఆవరణలో డీఆర్‌డీఏ పీడీ సలీంబాషా ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు నిర్వహించారు. మండలంలోని 648 గ్రూపులకు మంజూరైన రూ.2.60 కోట్ల మెగా చెక్కును పొదుపు మహిళలకు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, బుట్టా రేణుక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. మహిళా ఆర్థిక సాధికారత సాధించినప్పుడే కుటుంబ అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారు. పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పని చేస్తున్నారని, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలుపించుకోవాలని కోరారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా బుట్టా రేణుక పోటీ చేస్తుందని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. బుట్టా రేణుక మాట్లాడుతూ మహిళలు మహారాణులు కావాలనేదే సీఎం జగనన్న లక్ష్యమన్నారు. అక్కాచెల్లమ్మల కోసం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి, మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్, పేట శ్రీనివాసరెడ్డి, శివనీలకంఠప్ప, ముగతి విరుపాక్షిరెడ్డి, సర్పంచ్ తోట సావిత్రి, జెడ్పీటీసీ సభ్యుడు నిఖిల్ చక్రవర్తి, తహసీల్దార్ ఓబులేసు, ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు పాల్గొన్నారు.



పొదుపు మహిళలకు మెగా చెక్కును అందజేస్తున్న చెన్నకేశవరెడ్డి, బుట్టా రేణుక

వలంటీర్ల వ్యవస్థ ఆదర్శం

వంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బుట్టా రేణుక అన్నారు. శనివారం సచివాలయం-1 ఆవరణలో ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు, నదికైరవాడి, పోనకలదిన్నె గ్రామాల వలంటీర్లకు సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను వారు అందజేశారు. ఈ సందర్భంగా చెన్నకేశవరెడ్డి, బుట్టా రేణుక మాట్లాడుతూ వలంటీర్లు అవినీతికి తావులేకుండా ప్రభుత్వ ఫలాలను పేదల దరికి చేరుస్తున్నారన్నారు. పల్లెల్లో సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన సేవలు అందించడం సంతోషకరమన్నారు. చంద్రబాబు హయాంలో రైతులు వర్షాలు లేక, పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర నష్టాలకు గురయ్యారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న జగనన్నను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు.



సేవా పురస్కారాలు అందుకున్న వలంటీర్లతో చెన్నకేశవరెడ్డి, బుట్టా రేణుక

జగనన్న పాలనలోనే గ్రామాల అభివృద్ధి

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

తుగ్గలి: జగనన్న పాలనలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాల స్వరూపమే మారిపోయిందని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. జొన్నగిరిలో రూ.33 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, పగిడిరాయిలో రూ.68.54 లక్షలతో నిర్మించిన సచివాలయం, ఆర్‌బీకే, రూ.5.54 కోట్లతో కలచట్ల వరకు బీటీ రోడ్డు, కడమకుంట్లలో రూ.1.33 లక్షలతో నిర్మించిన సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్‌సెంటర్, సీసీ రోడ్డును శనివారం ఆమె ప్రారంభించారు. స్థలదాతలను అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యత ఇచ్చిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా స్థానికంగానే పరిపాలన అందించడంతో పాటు ప్రభుత్వ పరంగా ప్రజలకు అందే అన్ని రకాల సంక్షేమం, ఇతర ప్రభుత్వ సేవలను వేగంగా తక్కువ ఖర్చుతో అందించేందుకు దోహదపడుతోందన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో రూ.1.33 లక్షల మందికి శాశ్వత ఉద్యోగాలు సీఎం వైఎస్ జగన్ కల్పించామన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ భవనాలు, సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించడంతో గ్రామాల స్వరూపం మారిందన్నారు. కరోనా కష్టాలు మిగిల్చినా నిధుల కొరత లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ప్రజలు గత టీడీపీ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనను పోల్చి చూడాలన్నారు. తమ ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే ఓట్లు వేయమని సీఎం ధైర్యంగా అడుగుతున్నారన్నారు. ప్రజలకు ఓ మంచి పనైనా చేశామని చెప్పి ఓట్లు అడిగే ధైర్యం టీడీపీ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో లబ్ధిపొందిన వారు రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పీఐయూ డీఈ రమేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభాకరరెడ్డి, రామచంద్రారెడ్డి, జగన్నాథరెడ్డి, నాగేష్, హనుమంతు, బసిరెడ్డి, నారాయణనాయక్, అమరనాథరెడ్డి, సౌజన్య, పులికొండనాయక్, ఆదెమ్మ, మల్లికార్జునరెడ్డి, నాగప్ప, ఆదిలక్ష్మి, ప్రతాపరెడ్డి, చాంద్ బాషా, గుంతదేవి, టీఎండీ హుసేన్, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.



పగిడిరాయిలో ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వలంటీర్లకు సన్మానం


తుగ్గలి జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. వలంటీర్ జిట్టా కదిరప్పకు(జీ.ఎర్రగుడి)సేవా వజ్ర, నారాయణమ్మ(జీ.ఎర్రగుడి), బ్రహ్మానందరెడ్డి(జొన్నగిరి సచివాలయం-2), వీరప్రతాప్(రాతన), నాగార్జున(పెండేకల్లు), బాలు(మారెల్ల) వలంటీర్లకు సేవా రత్న, మిగిలిన వలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందేలా చూస్తోందన్నారు. వలంటీర్ వ్యవస్థ పేదలకు ప్రభుత్వంపైన, అధికారం యంత్రాంగంపైన విశ్వాసం, భరోసా కలిగించిందన్నారు. మరింత సేవాభావంతో పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం వలంటీర్లతో కలిసి సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, మోహన్‌రెడ్డి, హుసేన్, చంద్రశేఖరరెడ్డి, సుధాకరరెడ్డి, నాగభూషణరెడ్డి, గోపాల్‌రెడ్డి, రఘు, నాగప్ప, సుధాకరరెడ్డి, గిడ్డయ్య పాల్గొన్నారు.



తుగ్గలిలో పురస్కారాలు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వైఎస్సార్‌సీపీలో చేరిక

కృష్ణగిరి: మండల పరిధిలోని ఆగవేలి గ్రామ టీడీపీ అనుకూల ప్రజాప్రతినిధి, నాయకులు, కార్యకర్తలు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పత్తికొండలోని స్వగృహంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ కురువ బోడెమ్మ, సుధాకర్, కురువ పెద్ద అంజనయ్య, రామాంజనేయులు తదితరులు ఉన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే కృషితో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు మద్దయ్య, తెలుగు వెంకటేశ్వర్లు ఉన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

మధ్యంతర భృతిని ప్రకటించాలి

ఎమ్మిగనూరు టౌన్: ఉద్యోగ, పాధ్యాయులకు ప్రభుత్వం మధ్యంతర భృతిని ప్రకటించి పీఆర్సీ, డీఏ బకాయిలను విడుదల చేయాలని ఏపీ జేఏసీ చైర్మన్ వెంగళరెడ్డి, తాలూకా నాయకులు మద్దిలేటి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీ ఎన్‌జీఓ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

ఘనంగా గజోత్సవం

హొళగుంద: సిద్ధేశ్వరస్వామి జాతర ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం రాత్రి హొళగుందలో గజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉచ్చాయంలో ప్రతిష్ఠించిన గజ(ఏనుగు) విగ్రహంపై సిద్దప్ప, సిద్ధమ్మ ఉత్సవ మూర్తులకు కొలువుంచి పూజలు నిర్వహించారు. అనంతరం తేరు బజారులో ఉచ్చాయాన్ని ఎదురు బసవన్న గుడి వరకు లాగారు. గజోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు





ఎర్రగుడిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి, లింగంపల్లిలో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ

కృష్ణగిరి: ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే అలాంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. మండల పరిధిలోని ఎస్‌హెచ్ ఎర్రగుడి, మన్నెకుంట, బి.ఎర్రబాడు గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో గ్రామాల్లో ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా, అల్లర్లు సృష్టించినా తమకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో మద్యం, సారా విక్రయించే వారిపై చర్యలు తప్పవన్నారు. అనంతరం సైబర్ నేరాలు, దిశా చట్టం, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై ఆయన అవగాహన కల్పించారు.

హొళగుంద: త్వరలో జరిగబోయే సాధారణ ఎన్నికల్లో అల్లర్లు సృష్టించడం, ఇతర అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పెద్దయ్యనాయుడు హెచ్చరించారు. శనివారం ఆయన హెబ్బటం, లింగంపల్లి తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో సమావేశమై మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే ఆయా పార్టీల నాయకులు నిబంధనలు పాటించాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. నేర చరితులు, ఇతర కేసుల్లో ఉన్న వారిపై నిఘా ఉంచుతామన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

మాలల మహా గర్జనను జయప్రదం చేయాలి

ఆస్పరి: వచ్చే నెల 1న ఆస్పరిలో నిర్వహించే మాలల మహా గర్జనకు తరలి రావాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గుడిసె మహానంది కోరారు. శనివారం ఆస్పరి సమీపంలోని రామతీర్థంలో మాల మహానాడు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు ఐక్యంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

19న వలంటీర్లకు ప్రశంసా పత్రాలు

ఆస్పరి: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 19న ఆస్పరి సచివాలయం-1-2 వలంటీర్లకు ప్రశంసా పత్రాలు ఇవ్వనున్నట్లు ఎంపీడీపీ లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు. అలాగే మండలంలోని మిగతా సచివాలయాల వలంటీర్లకు కూడా ప్రశంసా పత్రాలు అందజేయాలని ఆయన పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చారు.